www.prajasakti.com
ప్రజాశక్తి
శుక్రవారం 13 అక్టోబర్ 2023 5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సత్కారం

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న వాసంశెట్టి వెంకటేశ్వరరావును భీమనపల్లి కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయులు సత్కరించారు. భీమనపల్లి ఎంపిపి పాఠశాలలో గురువారం హైస్కూల్ హెచ్ఎం నూకల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో అవార్డు గ్రహీత వెంకటేశ్వరరావు దుర్గాలక్ష్మి దంపతులను సత్కరించి వెంకటేశ్వరరావు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంఇఒ సత్తి సత్య కష్ణ, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సూదా రామారావు, గుత్తుల సుబ్రహ్మణ్యం, వై.శ్రీనివాస్ కాంప్లెక్స్ సంయుక్త కార్యదర్శి జివి.కష్ణారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వెంకటేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్నదృశ్యం

కట్టేవి ఇళ్లు కాదు... ఊళ్లు

- బహిరంగ సభలో సిఎం జగన్మోహన్‌రెడ్డి
- జగనన్న ఇళ్లకాలనీలో గృహాలకు ప్రారంభోత్సవం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి, సామర్లకోట రూరల్

వైసిపి ప్రభుత్వ హయాంలో కట్టేవి ఇళ్లు కాదని, ఊళ్లు అని ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం సామర్లకోట-జి.రాగంపేట రోడ్డులో నిర్మించిన వైఎస్ఆర్ జగనన్న కాలనీలో ఇళ్లను ఆయన రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. సామూహిక గృహ ప్రవేశాల నిర్వహించారు. అనంతరం జూనియర్ కాలేజీ గ్రౌండ్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక ఇళ్లు లేని 31 లక్షల కుటుంబాలకు ఇళ్ల స్థలాలు కేటాయించామన్నారు. రెండేళ్లలోనే పేదల సొంతింటి కలను నెరవేర్చామని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 17వేల జగనన్న కాలనీలు ఏర్పాటు అవుతున్నాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో 7.43 లక్షల ఇళ్ల నిర్మాణం ఇప్పటికే పూర్తి చేశామని వెల్లడించారు. జగన్ అన్న కాలనీలో గృహప్రవేశం చేసిన ఆయన ఇంటిని నిర్మించుకున్న కుటుంబానికి పట్టు వస్త్రాలు అందజేశారు. అనంతరం కాలనీలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు జోగి రమేష్, దాడిశెట్టి రాజా, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు, కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా, ఎంపీలు వంగా గీత, పిల్లి సుభాష్ చంద్రబోస్, మిథున్ రెడ్డి, మాజీ మంత్రి కురసాల కన్నబాబు పలువురు ఎంఎల్‌ఎలు, ఎంఎల్‌సిలు, రాష్ట్ర బిసి అయ్యాక కార్పొరేషన్ చైర్మన్ ఆవాల రాజేశ్వరి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ప్రతిపక్షాలపై విమర్శలు

సామర్లకోట సభలో సిఎం జగన్మోహన్‌రెడ్డి ప్రతిపక్షాలపై తీవ్ర విమర్శలు చేశారు. 35 ఏళ్ల పాటు కుప్పానికి ఎంఎల్‌ఎగా ఉన్న చంద్రబాబు ఆ గ్రామానికి చేసిందేమీ లేదన్నారు. ఒక్క పేదవానికి సెంటు భూమి కూడా ఇవ్వలేదన్నారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాతనే కుప్పం అభివృద్ధి చెందిందన్నారు. కంటిన్యూస్‌గా ఒక నెలపాటైనా చంద్రబాబు రాష్ట్రంలో కనిపించారా? అని ప్రశ్నించారు. ఆయనకు గాని, ఆయన్ని సమర్థించేవారికి గాని రాష్ట్రంపై అసలు ప్రేమ ఉందా? అన్నారు. దత్తపుత్రునికి హైదరాబాద్‌లో శాశ్వత నివాసం ఉందని, అయితే ఆయన ఇంట్లో ఇల్లాలు మాత్రం ప్రతి మూడేళ్లకు ఒకసారి మారిపోతుంటారని విమర్శించారు. మహిళలపై, పెళ్లిళ్ల వ్యవస్థపై గౌరవం లేని వ్యక్తి నాయకుడు ఎలా అవుతాడని ప్రశ్నించారు. భీమవరం, గాజువాకలను పవన్ యూజ్ అండ్‌త్రోగానే భావిస్తారని ఆరోపించారు. అభిమానుల ఓట్లు హోల్‌సేల్‌గా అమ్ముకునేందుకు అప్పుడప్పుడూ బయటకు వస్తుంటారన్నారు.

పెద్దాపురం నియోజకవర్గంపై వరాలజల్లు

సామర్లకోట బహిరంగ సభలో ప్రసంగించిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పెద్దాపురం నియోజవర్గంపై వరాలజల్లు కురిపించారు. సామర్లకోట ప్రభుత్వ జూనియర్ కళాశాలను రూ.18 కోట్లతో డిగ్రీ కళాశాలగా అప్‌గ్రేడ్ చేయనున్నామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి సచివాలయానికి అదనంగా రూ.20 లక్షల అభివృద్ధి నిధులు దొరబాబు విజ్ఞప్తి మేరకు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. కాండ్రకోటలో అభివృద్ధి పనులకు రూ.6 కోట్లు, తూర్పుపాకలలో వంతెన నిర్మాణానికి రూ.4 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

దొరబాబును ఆశీర్వదించాలి

ప్రజలు ఆశీర్వదిస్తే 2024లో పెద్దాపురం ఎంఎల్‌ఎగా దవులూరి దొరబాబు విజయం సాధించడం ఖాయమని ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. దవులూరిపై ఆయన ప్రశంసల జల్లు కురిపించారు. వైసిపి పెద్దాపురం అభ్యర్థి దొరబాబేనని సిఎం ప్రకటించడంతో సభా ప్రాంగణంలో చప్పట్లతో మారుమోగింది. దవులూరి దొరబాబు పెద్దాపురం నియోజవర్గం అభివృద్ధికి నిరంతరం కషి చేశారన్నారు. నాయకుడంటే నిరంతరం ప్రజల మధ్యలో దొరబాబులా ఉండాలన్నారు.

పరిమితికి మించి జన సమీకరణతో ఇబ్బందులు

సామర్లకోటలో గురువారం నిర్వహించిన ముఖ్యమంత్రి బహిరంగ సభకు అధికారులు పరిమితికి మించి జనాన్ని తరలించారు. సామర్లకోటలో సభ అయితే కాకినాడ జిల్లా వ్యాప్తంగా విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడంపై సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. సిఎం గంట ఆలస్యంగా రావడంతో సభకు వచ్చిన ప్రజలు నానా ఇబ్బందులు పడ్డారు. కొంత మంది ప్రత్తిపాడు సెంటర్లో నాలుగు రోడ్ల జంక్షన్లో నడిరోడ్డుపై మండుటెండలో ఉండిపోయారు. వేదిక వద్ద పోలీసులు సరైన ఏర్పాట్లు చేయకపోవడంతో తరలివచ్చిన జనంతో అన్ని గ్యాలరీలు కిక్కిరిసిపోయాయి. సీఎం జగన్ గంటపాటు ఏకధాటిగా ప్రసంగించారు.

బహిరంగ సభకు వచ్చిన జనం, ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న సిఎం జగన్

లబ్ధిదారులకు పట్టు వస్త్రాలను అందిస్తునన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి

సభా ప్రాంగణం నిండిపోవడంతో ఎండలోనే పడిగాపులు కాస్తున్న ప్రజలు

కేంద్ర బృంద సభ్యులతో కొబ్బరి ఆధారిత పరిశ్రమ సభ్యులు

కొబ్బరి పరిశ్రమలను ప్రోత్సహించాలి

కేంద్ర బృందానికి కలెక్టర్ హిమాన్షు శుక్లా విజ్ఞప్తి

ప్రజాశక్తి-అమలాపురం

కొబ్బరి పంట అభివృద్ధి, విలువ ఆధారిత పరిశ్రమల ప్రోత్సాహకానికి పూర్తిగా సహాయ సహకారాలు అందించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా కేంద్ర బృందాన్ని కోరారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వారిని బంద సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. స్థానిక కలెక్టరేట్ నందు బందానికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా కొబ్బరి సాగు, విలువ ఆధారిత పరిశ్రమల ఆవశ్యకతపై రూపొందించిన ప్రాజెక్ట్ రిపోర్ట్ పై అవగాహన కల్పించారు. ఈ పర్యటనలో భాగంగా ముమ్మిడివరం లో ఏర్పాటు చేసేటువంటి వర్జిన్ కోకోనట్ ఆయిల్ యూనిట్ నందు ఉత్పత్తి చేసే కొబ్బరి ఉత్పాదకాల గురించి జిల్లా కలెక్టర్ బందానికి వివరించారు. పేరూరు గ్రామంలో గల స్వయం సహాయక సంఘాల మహిళలతో ఏర్పాటు చేసిన కొబ్బరి తాళ్ల తయారీ ఇండస్ట్రీ ని కొబ్బరి ప్యాక్ హౌస్ ను సందర్శించి వారితో బంద సభ్యులు ముఖా ముఖీ ఉత్పత్తులపై ఆరా తీశారు. మామిడికుదురు గ్రామంలో హస్తకళ ల సస్య ద్వారా తయారు చేస్తున్న క్యూరిట్ బొమ్మల యూనిట్ ను సందర్శించి అనంతరం మామిడి కుదురు మండలం పాశర్లపూడి లో నాబార్డ్ ఆధ్వర్యంలో నిర్వహించిన చిన్న కొబ్బరి పీచు తో తయారు చేయు బొమ్మల దుకాణం గురించి తదితర కొబ్బరి ఉత్పత్తు ల యూనిట్లను బందం సందర్శించి అధ్యయనం చేసిందన్నారు. పెదపట్నంలంక గ్రామంలో ఏర్పాటు చేసిన కొబ్బరి విలువ ఆధారిత ఉత్పత్తుల స్టాల్ ను సందర్శించి క్షుణ్ణంగా పరిశీలించారని కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి బి.వి.రమణ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ వరప్రసాద్, డిఆర్‌డిఎ, పథక సంచాలకులు బి.శివ శంకర ప్రసాద్‌తదితరులు పాల్గొన్నారు. **మామిడికుదురు**కేంద్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన ఒక జిల్లా ఒక ఉత్పత్తి ప్రోత్సాహకంలో భాగంగా కేంద్ర బందం గురువారం జిల్లా లో కలెక్టర్ హిమాన్షు శుక్లా వారి ఆధ్వర్యంలో గురువారం పెదపట్నంలంకలో శ్రీ సాయిలక్ష్మి క్వాయిర్ ఇండస్ట్రీస్ నందు క్షేత్ర స్థాయి సందర్శన, మరియు అవగాహన కల్పించారు.

నేడు పోస్టల్ బీమాపై అవగాహన

ప్రజాశక్తి-మండపేట

స్థానిక నారాయణరెడ్డి హాస్పిటల్ ఎదురుగా ఉన్న మోటార్ మెకానికల్ వర్కర్స్ అసోసియేషన్ బిల్డింగ్‌లో అంత్యోదయ దివాస్ లో భాగంగా శుక్రవారం రూ.399లకే రూ.10లక్షల ప్రమాద బీ మా సౌకర్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహి స్తున్న ట్లు పోస్ట్ మాస్టర్.శ్రీనివాసరెడ్డి గురువారం తెలిపారు.


పనులను పర్యవేక్షిస్తున్న సర్పంచ్ శ్రీదుర్గ

ప్రధాన రహదారిలో పిచ్చిమొక్కల తొలగింపు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లి సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం కు వెళ్లే ప్రధాన రహదారి వెంబడి పిచ్చి మొక్కలు, తుప్పలు పెరిగిపోయి పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు విద్యార్థినిలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు రహదారిని కొంతమేర స్థానికులు బహిర్భూమిగా ఉపయోగిస్తున్నారు. దీంతో సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ ఆధ్వర్యంలో గురువారం జెసిబి తో తుప్పలు తొలగించే పనులు చేపట్టడంతో రోడ్డుకు మోక్షం లభించింది. రోడ్డును బహిర్భూమి గా ఉపయోగిస్తుండడంతో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలు వురు కోరుతున్నారు. కార్యక్రమంలో వైసిపి నేత జొన్నాడ చిన్ని, కార్యదర్శి పరమట సాయిబాబు,మామిడిపల్లి శ్రీను పాల్గొన్నారు.

నేడు ఐ.పోలవరంలో 'స్పందన'

ప్రజాశక్తి-అమలాపురం

ఐ.పోలవరం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో శుక్రవారం మండల స్థాయి ప్రజా ఫిర్యా దుల పరిష్కార వేదిక స్పందన (జగనన్నకు చెబుదాం) కార్య క్రమం నిర్వహించనున్నటు కలెక్టర్ హిమాన్షు శుక్లా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలన్నారు.

కార్టూ'నిజం'

అలా అంటే... వచ్చే ఎన్నికల్లో మన సర్కారు పరిస్థితి కూడా ముగిసిన అధ్యాయం అయిపోతుందేమో.. చూస్కోండి సార్..!!

పలుచోట్ల 'జగనన్న ఆరోగ్య సురక్ష'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల గురువారం జగనన్న ఆరోగ్యా సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరాలు ఏర్పాటుచేశారు.

మామిడికుదురు పేదల ముంగిట వైద్యం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం జగనన్న సురక్ష కార్యక్రమం ఏర్పాటు చేసిందని పి.గన్నవరం ఎంఎల్‌ఎ కొండేటి చిట్టిబాబు తనయుడు వికాస్ అన్నారు. పెదపట్నంలో సర్పంచ్ గుబ్బల దుర్గ ఆధ్వర్యంలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాన్ని ఎంఎల్‌ఎ సోదరుడు వెంకటేశ్వరరావుతో కలసి తనయుడు సందర్శించారు. వైద్య నిపుణులు డాక్టర్ డివి.సత్యం, స్వర్ణలత, ఎం.మౌనిక, ఎస్.ఐశ్వర్య, ఐ స్పెషలిస్ట్ ఎస్. హుస్సే లు సుమారు 410 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. ఎంపిడిఒ కె.వెంకటేశ్వరరావు, పరిపాలనాధికారి కారుపల్లి వెంకటేశ్వరరావు, ఇఒపిఆర్డి అడబాల శ్రీనివాసరావు,పంచాయతీ కార్యదర్శి తాడి ఏసుబాబు, ఏర్పాట్లు పర్యవేక్షించారు. కొమ్ముల సత్యనాగభూషణం, కొమ్ముల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. **ఆలమూరు** మండలంలోని మూలస్థానంలో 'జగనన్న ఆరోగ్య సురక్ష' కోసం అంగన్‌వాడీలు ఏర్పాటుచేసిన ఉత్తమ పౌష్టికాహార ప్రదర్శనను వైద్యాధికారులు డాక్టర్ సువర్చల, డాక్టర్ మల్లికార్జునరావు, డాక్టర్ షమీ ఉన్నీసా, డాక్టర్ శిరీష, డాక్టర్ శ్రీలక్ష్మి తదితరులు పరిశీలించి సంతప్తిని వ్యక్తం చేశారు. అనంతరం వారి పర్యవేక్షణలో సుమారు 400 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచిత మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి రాజకుమార్, డిటి జానకి రామయ్య, కార్యదర్శి పి.రాజు, సూపర్‌వైజరు, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు. **ఆత్రేయపురం** జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాలను గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఆప్కో చైర్మన్ కప్పల శ్రీధర్, ఎంపిడిఒ నాతి బుజ్జి అన్నారు ర్యాలీ గ్రామం సచివాలయ 3 వద్ద వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి శ్రీనివాస్ జైపాల్, కార్యదర్శులు కష్ణమాచార్యులు తదితరులు పాల్గొన్నారు. **అమలాపురం రూరల్** బండారులంక జెడ్‌పి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ పెనుమల సునీత అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్‌పర్సన్ దంగేటి డోలమణి రుద్ర, ఎంపిపి కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు, జెడ్‌పిటిసి సభ్యుడు పందిరి శ్రీహరి, అధికారులు తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** టేకి గ్రామ సచివాలయం లో సర్పంచ్ కుక్కలు నాగమణి అధ్యక్షతన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, జెడ్‌పిటిసి సభ్యుడు పుట్టపూడి వీర వెంకట సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పెదపట్నలో వైద్యశిబిరాన్ని పరీక్షిస్తున్న ఎంఎల్‌ఎ సోదరుడు, తనయుడు

కరపత్రాలు ఆవిష్కరించిన కెవిపిఎస్ నాయకులు తదితరులు

రాష్ట్ర దళిత సదస్సు జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి ముమ్మిడివరం

ముమ్మిడివరంమండలం కెవిపిఎస్ మండల కమిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో అక్టోబర్ 15 కాకినాడలో జరగబోయే రాష్ట్ర దళిత సదస్సుకి పై చర్చించారు. సమావేశంలో కెవిపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు జి.దుర్గాప్రసాద్ ప్రతినిధిగా పాల్గొని కాకినాడలో జరగబోయే రాష్ట్ర దళిత సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రెండోసారి అధికారంలో వచ్చిన తర్వాత దళితులపై దాడులు పెరిగాయన్నారు. కార్యక్రమంలో ఎన్. అరుణ్ కుమార్, అరుణ్, ఎన్.వెంకటేష్, యు.ప్రసాద్, పి.బాలయ్య, డి.రాఘవులు, కె.లక్ష్మణ్, ఎం. సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

శ్రీచైతన్య టెక్నో విద్యార్థులతో భారతదేశం నమూనా

సమాజం పై విద్యార్థులకు అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

సమాజం పైన, దేశం పైన విద్యార్థులకు అవగాహన సదస్సు ద్రాక్షారామలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రిన్సిపల్ గ్రంధి లీలా వంశీ కృష్ణ మాట్లాడుతూ దేశంలోని అనేక నాగరికతలు, జాతులు, సాంప్రదాయాలు, మతాలు ఉంటాయని, విద్యార్థులంతా స్నేహపూరిత వాతావరణం లో కలిసిమెలిసి ఉండాలన్నారు. దేశానికి స్వాతంత్రం తీసుకురావడానికి అనేకమంది త్యాగాలు చేశారని వివరించారు. అనంతరం రీజనల్ ఇంచార్జ్ నరేష్ మాట్లాడుతూ విద్యార్థులకు ఐకమత్యంగా ఉండాలన్నారు. అనంతరం భారతదేశం నమూనా లో విద్యార్థులంతా దేశ చిత్రపటం ప్రతిబింబించేలా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎఒ గణేష్, డీన్ రామ్మూర్తి, ప్రైమరీ ఇంచార్జ్ నీలిమ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న జెవివి సభ్యులు తదితరులు

జెవివి ఆధ్వర్యంలో స్వామినాథన్ స్మారక సెమినార్

ప్రజాశక్తి-ముమ్మిడివరం

ల్యాంప్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ముమ్మిడివరంలో జన విజ్ఞాన వేదిక జిల్లా శాఖ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ ఎంఎస్.స్వామినాథన్ స్మారక సెమినార్‌ని ఉపాధ్యక్షులు జనిపల్లి సత్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ప్రధాన వక్త, సైన్స్ అండ్ టెక్నాలజీ కన్వీనర్ డాక్టర్. బండంగి రాంప్రసాద్ మాట్లాడుతూ వరి, గోధుమల్లో బహుళ స్థితిక జన్యువులు కలిగిన నూతన వంగడాలను సష్టించి హరిత విప్లవం ద్వారా వ్యవసాయ రంగంలో ఈ ఘనతకు ఎంఎస్.స్వామినాథన్ సాధించారని అన్నారు. భారత ప్రభుత్వం వ్యవసాయ రంగంలో విప్లవాత్మక సంస్కరణలు చేసి రైతుల సమగ్ర అభివద్ధి, స్వయం సాధికారత చేకూర్చడమే ఎంఎస్.స్వామినాథన్‌కు ఇచ్చే ఘనమైన నివాళి అని ఉద్ఘాటించారు. ముఖ్యఅతిథి, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కెవివి. సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్ఎస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ ఏర్పాటు చేసి భారతదేశం లో ఉన్నటువంటి శాస్త్ర పరిశోధన సంస్థలని, ప్రభుత్వ యంత్రాంగాన్ని, సహకార సంఘాలను, రైతులను జాగత పరిచి 'కషి విజ్ఞాన కేంద్రాలను' దేశవ్యాప్తంగా స్థాపించి అత్యధిక స్థాయిలో ఆహార పంటలు దిగుబడిని సాధించేలా వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేశాంన్నారు. దేశం కోసం, ప్రజల కోసమే జీవితానికి అంకితం చేసిన ప్రజా శాస్త్రవేత్తకు ప్రభుత్వం భారతరత్న బిరుదు ప్రదానం చేయాలన్నారు. కార్యక్రమంలో చెకుముకి అండ్ అకాడమిక్ జిల్లా కన్వీనర్ అబ్బులు, పీపుల్స్ సర్వీస్ ఎన్‌జిఒ కన్వీనర్ వెంకటేశ్వరరావు, డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్స్ ఉపన్యసించారు. అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

8 మంది విద్యార్థులకు అస్వస్థత

ప్రజాశక్తి -మామిడికుదరు

పి.గన్నవరం మండలం కె.ముంజవరం హైస్కూల్లో 8 మంది విద్యార్థులు అస్వస్థతకు గురైన సంఘటన గురువారం మద్యాహ్నం చోటుచేసుకుంది. పాఠశాల ఉపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది వారిని ద్విచక్ర వాహనాలపై పి.గన్నవరం పిహెచ్‌సికి తరలించారు. వైద్యాధికారి సురేంద్ర ఆధ్వర్యంలో సిబ్బంది వైద్యసేవలందించారు. విద్యార్థిని బాడీ స్ప్రే కొట్టుకుని రావడంతో ఆ వాసనకు 8 మంది అస్వస్థతకు గురయ్యారని అధికారులు తెలిపారు. అసలు వాస్తవాలు తెలియాల్సి ఉంది. ఎంఎల్‌ఎ చిట్టిబాబు, సర్పంచ్, ప్రజాప్రతినిధులు కారణాలు తెలుసుకుంటున్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో పలుచోట్ల సబ్‌స్టేషన్లలో మరమ్మతుల కారణంగా నేడు పలుచోట్ల విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని ఆ శాఖ అధికారులు గురువారం తెలిపారు. **ఆత్రేయపురం** 33 కెవి లైను మరమ్మతుల కారణంగా మండలంలోని అన్ని 17 గ్రామాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎం.రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. **మండపేట** బొమ్మూరు, మండపేట సబ్ డివిజన్లోని ఏడిద పరిధిలోని 220, 132కెవి సబ్ స్టేషన్ లలో మరమ్మతుల నేపథ్యంలో ఆలమూరు, చొప్పెల్ల, మండపేట, గొల్లపుంత, మాండవ్యపురం, తాపేశ్వరం సబ్ స్టేషన్ల పరిధిలోని పట్టణ, గ్రామాలకు, కర్మాగారాలకు శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరపరా నిలిపివేయబడుతుందని ఆ శాఖ రామచంద్రపురం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వై.విజయానంద్ గురువారం తెలిపారు.

విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని ధర్నా

ప్రజాశక్తి-రామచంద్రపురం

పెరుగు తున్న విద్యుత్ ఛార్జీలను తగ్గించా లని స్మార్ట్ మీటర్లు నిలిపివేయాలని ప్రజా సంఘాల గురువారం ధర్నా కార్యక్రమం నిర్వహి ంచారు. ఎఐకెఎమ్ఎస్, ఐఎఫ్‌టియు, పీ డీ ఎస్యూ, పివైఎల్ ప్రజాసంఘాలు ఆధ్వర్యంలో గంగవరం మెయిన్ సెంటర్‌లో నిరసన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అఖిలభారత్ రైతు కూలి సంఘం జిల్లా నాయకులు వి. భీమా శంకర్, పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధు, పివైఎల్ నాయకులు అంబటి కష్ణ తదితరులు మాట్లాడారు. శీతాకాలంలోనూ వేసవి నీ తలపించే విధంగా గహ విద్యుత్ బిల్లుభారీగా వస్తున్నాయని, ప్రతినెల ఛార్జీలు విపరీతంగా పెంచి కేంద్ర,రాష్ట ప్రభుత్వాలు సామాన్యుల పై పెనుభారం మోపుతున్నారు అన్నారు, తక్షణమే పెంచిన ఛార్జీలు తగ్గించాలని డిమాండ్ చేశారు. ప్రజలందరూ ఛార్జీల భారం తగ్గింపు కొరకు, ప్రమాదకరమైన కార్పొరేటీకరణ విధానాలు రద్దు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఐకెఎం ఎస్ నాయకులు చింతా రాజా రెడ్డి, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ వి.శ్రీను, టి.లక్ష్మణ్, జి.శ్రీనివాస్, కె. సంజయ్ బాబు, అడబాల వెంకన్న పూసయ్య, డి. రవి,త్రిమూర్తు తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాలు

ఆలమూరు జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిడిఒ, ఎంపిపి తదితరులు

ఉత్సాహంగా 'నా మట్టి-నాదేశం'

ప్రజాశక్తి-యంత్రాంగం

జిల్లాలో గురువారం పలుచోట్ల నా మట్టి -నా దేశం కార్యక్రమం నిర్వహించారు. వివరాలు ఇవి..

ఆలమూరు స్వాతంత్ర సమరయోధులను స్మరించుకోవడం మనందరి కర్తవ్యమని ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, ఎంపిడిఒ కె.జాన్ లింకన్ అన్నారు. నా మట్టి నా దేశం కార్యక్రమానికి మండలంలోని 18 గ్రామాల నుంచి మట్టి సేకరించి ఉపాధి హామీ చట్టం ద్వారా మట్టి కుండలో వేసి సీల్ చేసి గురువారం ఢిల్లీకి పంపించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. వారు మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన వారిని స్మరించుకోవడంలో భాగంగా దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి ఒకచోట మట్టి చేరవేసి దేశ ఐక్యతను చాటుకోవడానికి చేపట్టిందే ఈ కార్యక్రమని వారు తెలిపారు. కార్యక్రమంలో ఎఒ రామస్వరూప్, ఎపిఒ పి.ప్రసాద్, ఇంజినీరింగ్ కన్సల్టెంట్ కామత్ రామచంద్రరావు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు. **రామచంద్రపురం** మండల పరిషత్ కార్యాలయం వద్ద నా మట్టి నా దేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని పంచాయతీల నుండి తీసుకువచ్చిన మట్టిని కలిపి ఒక కుండలో నింపారు. ఎంపిడిఒ కీర్తి స్పందన మాట్లాడుతూ భారతదేశంలోని అన్ని ప్రాంతాల నుండి మట్టిని సేకరించి ఢిల్లీకి పంపుతున్నామని అన్నారు. కార్యక్రమంలో ఇఒపిఆర్‌డి సలట్ రాజు, ఎఒ సుబ్రహ్మణ్యం, సీనియర్ అసిస్టెంట్ లాజర్, ఎపిఒ అరుణ, యనమదల గ్రామపంచాయతీ సర్పంచ్ పంపన వీర వెంకటరమణ తదితరులు హాజరయ్యారు. **కపిలేశ్వరపురం** మండల పరిషత్ కార్యాలయం వద్ద మన దేశం-మన మట్టి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు . కార్యక్రమంలో ఎంపిపి మేడిశెట్టి సత్యవేణి, ఎంపిటిసి సభ్యులు, ఎంపిడిఒ ఎం. రామకష్ణారెడి తదితరులు, పాల్గొన్నారు. **మండపేట** స్థానిక వేగుళ్ళ సూర్యారావు ప్రభుత్వ పాఠశాలలో నా మట్టి నా దేశం కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఆర్.నాగ్ కుమార్, ఐ.ప్రసాద్, సిహెచ్.సత్యనారాయణ మూర్తి తదితరులు పాల్గొన్నారు

నగదు అందజేస్తున్న దాత అప్పారావు

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-ఆలమూరు

సూర్యారావుపేటకు చెందిన టేకుమూడి శ్రీనివాస్ కుమారుడు సాయి తేజకు లివర్ ట్రాన్స్ ప్లాంటేషన్ జరగాల్సి ఉంది. దీనికోసం రిటైర్డ్ ప్రభుత్వ అధికారి కాల అప్పారావు మనుమరాలు ఉషారాణి పంపిన ఆర్థిక సాయాన్ని సర్పంచ్ చింతపల్లి వెంకటలక్ష్మి, వైసిపి నేత చింతపల్లి నాగేశ్వరరావు, గ్రామ పెద్దల సమక్షంలో సాయి తేజ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని గురువారం అందించారు. ఎవరికి ఆపద వచ్చిన నేనున్నానని అందరికీ ఆర్థిక సహాయాన్ని చేస్తున్న రిటైర్డ్ అధికారి అప్పా రావు ను సర్పంచ్, గ్రామ పెద్దలు అభినందించారు.

నేరాలు ఘోరాలు

అనుమానస్పద స్థితిలో మహిళ మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

అనుమానస్పద స్థితిలో ఒక యువతి ఉరిపోసుకుని మరణించిన సంఘటన గోపాలపురంలో గురువారం చోటుచేసుకుంది. ఎఎస్ఐ శోభనాద్రి తెలిపిన వివరాల ప్రకారం... స్థానిక సంత మార్కెట్లోని నివాసం ఉంటున్న దొంగ బుల్లి నిర్మల రాణి(23) ఆమె ఇంట్లో ఎవరు లేని సమయంలో తలుపులు గడియ పెట్టి ఫ్యాన్‌కు చీరతో ఉరి పోసుకుని మరణించింది. హైదరబాద్‌లో ఓ సూపర్ మార్కెట్‌లో పనిచేస్తుంది. ఈ నెల 11న ఆమె తల్లిను చూడటానికి గోపాలపురం వచ్చింది. ఆమె తల్లి స్థానికంగా గొట్టాల ఫ్యాక్టరీలో కూలి పనికి వెళ్లింది. తల్లి ఇంటికి వచ్చేసరికి నిర్మల రాణి ఉరి పోసుకుని వెళుడుతూ కనిపించింది. దీంతో తల్లి నాగమణి పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటన స్థలానికి వెళ్లి, పరిశీలించి, పంచనామ నిర్వహించి పోస్ట్ మార్టం నిమిత్తం కొవ్వూరు ప్రభుత్వాసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్లు తెలిపారు. ఆమె తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానస్పద కేసును నమోదు చేసినట్లు ఎఎస్ఐ తెలిపారు.

పోగొట్టుకున్న బంగారం లభ్యం

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం నుంచి రాజమహేంద్రవరం వెళ్లే క్రమంలో రఘుదేవపరం సమీపంలో ఆటోలోంచి పడిపోయిన 40 కాసుల బంగారంతో కల్గిన బ్యాగ్ లభ్యమైంది. బుధవారం జాలిమూడి వెళ్తున్న ముగ్గురు వ్యక్తులకు ఆ బ్యాగు దొరికింది. ఆ బ్యాగ్‌ను వారు భద్రపర్చారు. మీడియాలో వచ్చిన సమాచారంతో ఆ బ్యాగు తమకు దొరికిందని బాధితురాలి కుటుంబీకులకు తెలియచేయడంతో గురువారం ఆ బ్యాగును వారికి అప్పగించారు. బ్యాగు అందించిన వ్యక్తులకు ఆమె కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలోని మోరంపూడి జంక్షన్ వద్ద ద్విచక్రవాహనంపై తల్లీ, కొడుకు వెళ్తూ ప్రమాదవశాత్తు పడిపోయిన సంఘటనలో తల్లి సుశీల గాయాలపాలయ్యారు. అదే సమయంలో కలెక్టరేట్‌కు వెళ్తున్న కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత, జెసి తేజ్ భరత్‌లు సంఘటన ప్రాంతంలో ఆగి 108కు ఫోన్ చేసి వాహనాన్ని రప్పించి వారిని ఆసుపత్రికి తరలించారు.

సారాతో వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలోని వెంకటాయపాలెంలో ఐదు లీటర్ల నాటుసార కలిగి ఉన్న వ్యక్తిని అరెస్టు చేసి కోర్టుకి తరలించినట్లు ఎస్ఇబి సిఐ డి.సుధ గురువారం తెలిపారు. ముందస్తుగా వచ్చిన సమాచారంతో వెంకటాయపాలెం గ్రామంలో దాడులు నిర్వహించగా మైనం.గంగరాజు వద్ద 5 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని కోర్టులో హజరుపర్చినట్లు తెలిపారు.

సారా బట్టీలపై దాడి.. ముగ్గురు అరెస్టు

ప్రజాశక్తి - గోకవరం

గోకవరం గ్రామ శివారు గంగాలమ్మ గుడి సమీపంలో కాస్తున్న సారా బట్టీలపై గురువారం ఎస్ఇబి అధికారులు దాడి చేశారు. ఈ దాడిలో కోరుకొండ మండలం జంబూపట్నంకి చెందిన కాంద్రేగుల శంకర్రావు, అనుబోయిన శ్రీనులను అరెస్టు చేసి వారు వద్ద నుంచి 40 లీటర్ల సారా, రెండు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. 800 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. బట్టీలను నిర్వహిస్తున్న గోకవరానికి చెందిన రాయవరపు సతీష్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి కోర్టులో హజరుపర్చినట్లు ఎస్ఇబి సిఐ జి.సత్యనారాయణ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్ఐలు టి.నిరంజన్‌రావు, ఎం.రామశేషయ్య, కానిస్టేబుల్ డిఎస్.రఘు పాల్గొన్నారు.

ర్యాలీ చేసిన వారిపై కేసు

ప్రజాశక్తి - గోపాలపురం

అనుమతి లేకుండా కొవ్వొత్తుల ర్యాలీ చేసిన టిడిపి, జనసేన పార్టీలకు చెందిన 26 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. ఈ నెల 8, 9 తేదీల్లో మండలంలోని గోపాలపురం, గోపవరం గ్రామాల్లో 144 సెక్షన్‌ను ఉల్లంఘించి కొవ్వొత్తుల ర్యాలీ చేసినందుకు వారిపై వివిధ సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మద్యం సీసాల ధ్వంసం

ప్రజాశక్తి - నిడదవోలు

తూర్పుగోదావరి జిల్లా ఎస్ఇబి అధికారి ఆదేశాలతో ఎస్ఇబి ఎఎస్‌పి సమక్షంలో నిడదవోలు ఎస్ఇబి స్టేషన్ పరిధిలో నమోదు అయిన 13 కేసులల్లో పట్టుబడిన 183 మద్యం సీసాలను మధ్యవర్తుల సమక్షంలో ధ్వంసం చేశారు.

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - మండపేట

ద్వారపూడి రైల్వేస్టేషన్ సమీపంలో గూడ్స్ గోడ పక్కన గుర్తు తెలియని యువకుని మృతదేహం లభించింది. ఆ యువకుడి వయస్సు 35 నుంచి 40 ఏళ్ల వరకూ ఉంటుందని రూరల్ ఎస్ఐ శివకృష్ణ తెలిపారు.

నాటుసారా, అక్రమ మద్యం ధ్వంసం

ప్రజాశక్తి - కొత్తపేట

ఎస్ఇబి కొత్తపేట పరిధిలో అడిషినల్ ఎస్‌పి(అడ్మిన్) ఖాదర్ బాషా సమక్షంలో ఈ ఏడాది జనవరి ఒకటి నుంచి మే 31 వరకూ నమోదైన 70 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 548 లీటర్ల నాటు సారా, 14 కేసుల్లో పట్టుబడిన 286 మద్యం సీసాలను ధ్వంసం చేశారు. వీటి విలువ సుమారు రూ.2 లక్షల వరకూ ఉంటుందని అమలాపురం అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్(ఇన్‌ఛార్జ్) మద్దాల శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ మణి కుమార్, మహిళా పోలీసులు తేజస్వి, సింధు, పాల్గొన్నారు.

పేదవాని సొంతింటి కల సాకారం

ప్రజాశక్తి-మండపేట

గతంలో ఎన్నడూ లేని విధంగా లక్షలాది గృహాలను నిర్మించే బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టి పేదవాడి సొంతి ఇంటి కలను సాకారం చేస్తున్న ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందని ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు అన్నారు. గురువారం స్థానిక మండల పరిధిలోని సోమేశ్వరం 1 లేఔట్‌లో ముఖ్యమంత్రి సామర్లకోట నుంచి సామూహిక గృహప్రవేశాలను వర్చువల్ విధానంలో ప్రారంభించిన గృహ సముదాయాలను ఎంఎల్‌సి తోట, అధికారులు వీక్షించారు. ఈ సందర్భంగా తోట మాట్లాడుతూ సోమేశ్వరం 1 లేఔట్ కు మూడు ఎకరాలు 50 సెంట్లు స్థలాన్ని సేకరించి 155 ఇల్లు మంజూరు చేశారని వీటిలో 106 గహాలు తొలి దశలో ప్రారంభించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ ఎస్ నుపూర్ అజయ్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి ఆవాస్ యోజన కింద సోమేశ్వరం వన్ లేఔట్ లో 106 గహాలను వర్చువల్ విధానంలో ప్రారంభించామన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి వరకు 8,545 గహాలు నిర్మించారని, ఇంకా జిల్లాలో 24, 306 గృహ నిర్మాణాలు వివిధ దశలో ఉన్నాయన్నారు. ప్రతి లేఔట్ లో జలజీవన్ మిషన్ కింద వ్యక్తిగత కుళాయి కనెక్షన్లు అందిస్తారన్నారు. విద్యుత్ కనెక్షన్ అంతర్గత రహదారులు అప్రోచ్ రోడ్లు డ్రైనేజీలు వంటి కనీస మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ పి.సింధు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ దూలం పద్మ వెంకన్నబాబు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గ రాణి, ఎంపిపిలు వెంకటరమణ, ఉన్నమట్ల వాసు, రైస్ మిల్లుల అధ్యక్షులు వేగుళ్ల పట్టాభిరామయ్య చౌదరి, వైసిపి రాష్ట్ర నాయకులు కర్రి పాపారాయుడు తదితరులు పాల్గొన్నారు.

సామూహిక గృహాల ప్రారంభోత్సవంలో ఎంఎల్‌సి తోట, అధికారులు

ఒపిఎస్ కోసం పోస్ట్ కార్డు ఉద్యమం

ప్రజాశక్తి-మండపేట

జిపిఎస్, సిపిఎస్‌ని రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని కోరుతూ యుటిఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్‌కార్డు ఉద్యమం స్థానిక ఎస్ఎస్‌వివి హైస్కూల్ నందు గురువారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా సిపిఎస్ కమిటి కన్వీనర్ ప్రదీప్ కుమార్, జెవివి రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి జ్యోతి బసు, మాట్లాడుతూ అధికారంలోకి రాక ముందు అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సిఎం జగన్ సిపిఎస్ రద్దు చేస్తామని చెప్పి మాట తప్పరన్నారు. జిపిఎస్ రద్దు కోసం రాష్ట్ర, తాలూకా, మండల కేంద్రాల్లో దశలవారి పోరాటం చేస్తామన్నారు. సిపిఎస్ రద్దుచేసి జిపిఎస్ ను ప్రభుత్వం హడావుడిగా తెరమీదకు తీసుకొచ్చి ఒదన్నారు. దీంతో ఉద్యోగుల, ఉపాధ్యాయుల పరిస్థితి పెనం మీద నుంచి పోయిలో పడినట్లు అయిం దన్నారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు కొవ్వూరి గోపాలకష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి ప్రదీప్ కుమార్, పి.సురేంద్ర కుమార్, రాయుడు శ్రీనివాస్, కె.సత్తిబాబు, కె.రామచంద్రరెడ్డి, త్రినాథ్ తాడి శ్రీని వాస్, పి సూరిబాబు,జి.రాజు తదితరులు పాల్గొన్నారు.

పోస్ట్‌కార్డుఉద్యమంలో డాక్టర్ రవికుమార్, ఉపాధ్యాయులు

రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి-అమలాపురం

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉమ్మడి తూర్పుగోదావరి స్థాయి కాకినాడ ఎస్ఎ గ్రౌండ్స్ లో జరిగిన వివిధ క్రీడల పోటీలలో స్థానిక ఆదిత్య పాఠశాల కామనగరువు విద్యార్థులు ఐ.సూర్య వెంకట శ్రీ కిరణ్(10వ తరగతి) అండర్-17 ఆర్చరీ విభాగం, ఆర్.డానీ కుమార్(9వ తరగతి) అండర్ - 14 షార్ట్ ఫుట్ విభాగం లో జిల్లా మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. కె.హాసినీ ప్రభ(7వ తరగతి) అండర్-14 విభాగం బ్యాడ్మింటన్‌లో 3వ స్థానం దక్కించుకుని రాష్ట్ర స్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. వీరిని ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ ఎన్.శేషారెడ్డి, డైరెక్టర్ ఎన్.శతిరెడ్డి, స్థానిక ఆదిత్య జూనియర్ కళాశాలల ప్రిన్సిపల్ చలపతిరావు, పాఠశాల ప్రిన్సిపల్ రామ ప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ సుధ తదితరులు ప్రశంసించారు. **మండపేట** స్థానిక శ్రీ వేగుళ్ల సూర్యారావు ప్రభుత్వ జూనియర్ కళాశాలకు చెందిన 15 మంది విద్యార్థిని విద్యార్థులు ఇటీవల జరిగిన ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 సెలెక్షన్స్ లో రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సినల్ ఎస్‌వి.ప్రసాద్ రెడ్డి అన్నారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభ నిర్వహించారు. సాఫ్ట్ బాల్ పోటీలలో పి.వరం జ్యోతి, హ్యాండ్ బాల్ లో సిహెచ్.కార్తిక్, ఎస్.మహేంద్ర, బాస్కెట్‌బాల్లో పి. సత్యనారాయణ, టెన్నికాయిట్ లో జి.సంతోష్, వి.సాయిరాం, రిబ్కా, గాయత్రి. చెస్ లో దేవకీ కల్యాణి, నవ్య. బాల్ బాడ్మింటన్ అబ్దుల్ రహీం,ఖాజా బాబా, రమ్య రేణుక, జనని, షటిల్ బ్యాడ్మింటన్ లో హావిలా జాయ్స్‌లను కళాశాల వ్యాయమ అధ్యాపకులు ఇవివి.సత్యనారాయణ, కళాశాల అభివద్ధి కమిటీ చైర్మన్ వేగుళ్ల చైతన్యబాబు, సూర్యానారాయణ రెడ్డి, లైబ్రేరియన్ సువర్ణ కుమార్, సమర్పణ కుమార్ లు అభినందించారు.

విద్యార్థులను అభినందిస్తున్న అమలాపురం ఆదిత్య పాఠశాల ప్రిన్సిపల్ రామ ప్రసాద్

మండపేటలో పోటీలకు ఎంపికైన క్రీడాకారులతో వేగుళ్ల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపల్

వెదురుపాక సావరంలో మహాశక్తి ప్రచారం

ప్రజాశక్తి-మండపేట

రాయవరం మండలంలోని వెదురుపాక సావరం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా మహాశక్తి కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు ఇచ్చిన నివేశనా గహాలకు వైసిపి ప్రభుత్వం ఒటిఎస్ అమలు చేసి ముక్కు పిండి వసూలు చేస్తోందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో వాడిన విద్యుత్‌కు నేడు ట్రోప్ చార్జీలో సర్దుబాటు, చార్జీలు మెయింట్నెస్ చార్జీల పేరుతో డబ్బులు వసూలు చేస్తోందన్నారు. ప్రజల నుండి వైసిపి ప్రభుత్వం పన్నుల రూపంలో డబ్బులు దండుకుంటుందా లేక సంక్షేమపాలన అందిస్తుందో ప్రజలు గుర్తించాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. **ఆత్రేయపురం** మండలం లోని పులిదిండి గ్రామంలో రెండవ రోజు బాబుతో నేను కార్యక్రమాన్ని గ్రామ టిడిపి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు మరియు కొత్తపేట నియోజకవర్గ టిడిపి ఇంఛార్జ్ బండారు సత్యానందరావు మాట్లాడుతూ రాష్ట్రంలో గడప గడపకూ.. ప్రతి ఒక్కరు చంద్రబాబుకే మద్దతు తెలుపుతున్నారని అన్నారు. అనంతరం స్థానిక ఇమ్మానియేల్ చర్చిలో చంద్రబాబు కొరకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఇంటింటికి తిరిగి బాబుతో నేను కరపత్రాలను పంపిణీ చేశారు.

ఉపాధి పనులపై సామాజిక ప్రజావేదిక

ప్రజాశక్తి-ఆత్రేయపురం

మండలంలో 17 గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి పనులపై గురువారం మండల ప్రజా పరిషత్ కార్యాలయా ఆవరణలో ఎంపిపి కుండా అన్నపూర్ణ అధ్యక్షతన సామాజిక ప్రజావేదిక జరిగింది. గత ఏడాది ఏప్రిల్ నుండి ఈ ఏడాది మార్చి వరకు వరకు జరిగిన 542 పనులకు సంబంధించి రూ.10, 35,39,451 సంబంధించి పది రోజుల నుంచి గ్రామాల్లో చేసిన ఉపాధి పనులకు ఆడిట్ నిర్వహించి ఆయా పంచాయతీల వద్ద గ్రామ సభలు నిర్వహించి డ్వామా పిడి ఎస్ మధుసూదన్ ఆధ్వర్యంలో డిఆర్‌పిలు గ్రామాల వారీగా చేసిన పనులకు చదివి వినిపించారు. 17 గ్రామాలకు సంబంధించి పలు లోపాలను అధికారులు గుర్తించారు. రూ.లక్షల్లోనే రికవరీ చూపించాల్సి ఉండగా కేవలం రూ.30,680 రికవరీ చూపించడం గమనార్ధం. కార్యక్రమంలో జెడ్‌పిటిసి సభ్యుడు సాయిబాబా కప్పల శ్రీధర్, కనుమూరు శ్రీనివాసరాజు, అధికారులు ఎంపిడిఒ నాతి బుజ్జి, ఎఒ సురేందర్ రెడ్డి, విజిలెన్స్ అధికారి కె. భీమేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మండపేట ఐటిఐ కళాశాలలో స్నాతకోత్సవం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక ఆలమూరు రోడ్డులోని ఎస్‌విపిఆర్ ఐటిఐ కళాశాల్లో స్నాతకోత్సవం కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎంఇఒ నాయుడు రామచంద్రరావు మాట్లాడుతూ వత్తి విద్య కోర్సులు పూర్తిచేసి స్వయం ఉపాధి పొందవచ్చునన్నారు. అనంతరం కళాశాల అధినేత కోనే వీర్రాజుతో కలసి 55 మందికి పట్టాలను అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కె.హనుమంతరావు, అధ్యాపకులు కుండా రాంబాబు, శ్రీను, నాతి సురేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా మార్ట్‌లో అమ్మకాలు పెంచాలి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

డ్వాక్రా సంఘాల ఆధ్వర్యంలో ఉప్పలగుప్తంలో ఏర్పాటు చేసిన చేయూత మహిళా మార్ట్ లో నాణ్యమైన సరుకులు అందించి అమ్మకాలు పెరిగేలా చర్యలు తీసుకోవాలని డిఆర్‌డిఎ అడిషనల్ డైరెక్టర్ మహిత సూచించారు. ఉప్పలగుప్తంలో మహిళా మార్ట్ ను మహిత గురువారం పరిశీలిం చారు. అనంతరం మహిళా శక్తిభవన్‌లో డిఆర్‌డి ఎపిఎం, సిసి, విఒఎలకు అవగాహనా సదస్సు నిర్వహించారు. మహిళా మార్ట్ కమిటీలు చురుగ్గా వ్యవహరించాలని అదేవిధంగా ఎప్పటికప్పుడు మార్ట్ లో కావలసిన అన్ని సరుకులను ఉంచి కొనుగోలుదారులకు సత్వర సేవలు అందించాలని సూచించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ, ఎపిడి జిలాని, డిపిఎం విజయకుమార్, చేయూత ఎపిఎం శామ్యూల్, ఎపిఎం, కె.వెంకటలక్ష్మి, సిసిలు ఎస్.ఆనందబాబు, సత్యనారాయణ అమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు వేద పండితులు సస్పెన్షన్

ప్రజాశక్తి - అన్నవరం

అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానంలో విధులకు డుమ్మా కొట్టిన ఇద్దరు వేద పండితులను సస్పెన్షన్ చేసేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. బుధవారం స్వామివారి నిత్య కళ్యాణం కార్యక్రమంలో వైదిక పరంగా విధులు నిర్వహించాల్సిన అమరేశ్వర్, చలపతి విధులకు డుమ్మా కొట్టారు. దీంతో వీరిని సస్పెండ్ చేయాలని దేవస్థానం ఇఒ ఆజాద్ ఆదేశాలు జారీ చేశారు. దీంతో సంబంధిత అధికారులు వీరిపై చర్యలకు ఉపక్రమించారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

ప్రజాశక్తి - పెద్దాపురం

జె.మ్మాపురంలో గురువారం రైతుల కమతాల్లో ఏరువాక కేంద్రం, మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం సంయుక్తంగా ఆధ్వర్యంలో వరిలో మానిపండు తెగులు నివారణ ప్రయోగాన్ని రైతులకు అర్థమయ్యే రీతిలో వివరించారు. ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ డాక్టర్ సిహెచ్ వెంకట నరసింహారావు మాట్లాడుతూ మాని పండు తెగులు నివారణకు సంబంధించిన నివారణా చర్యలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్టేరు ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం తెగుళ్ల నివారణా విభాగం శాస్త్రవేత్త డాక్టర్ ఎం.రామభద్రరాజు, డాక్టర్ కె.మౌనిక వివిధ వ్యవసాయ అంశాలపై రైతులతో చర్చా గోష్టి నిర్వహించారు.

సొంత గ్రామంలోనే స్థలాలు ఇవ్వాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

సొంత గ్రామాల్లోనే లబ్ధిదారులు ఇళ్ల స్థలాలను కేటాయించాలని జడ్‌పిటిసి సభ్యులు గవరసాన సూరిబాబు సిఎం జగన్‌కు గురువారం వినతిపత్రం అందించారు. తాటిపర్తి, చంద్రమాంపల్లి, దివిలి, తిరుపతి, ఉలిమేశ్వరం, కాంద్రకోట, మర్లావ, తూర్పు పాకలు, సిరివాడ, గుడివాడ గ్రామాలకు సంబంధించి సుమారు 2,500 మంది లబ్ధిదారులకు 20 కిలోమీటర్ల దూరంలోని రామేశంమెట్ట సమీపంలో ఇళ్ల స్థలాలు ఇచ్చారన్నారు. అంతదూరంలో ఇళ్ల నిర్మాణాలకు లబ్ధిదారులు సుముఖంగా లేరన్నారు. 20 కిలోమీటర్ల దూరంలో ఇళ్ల స్థలాలు ఇవ్వటం వల్ల వారు కూలిపనులకు ఇబ్బందులు పడతారన్నారు.

'వివేకనంద' విద్యార్థుల రక్తదానం

ప్రజాశక్తి-అమలాపురం

స్వామి వివేకానంద యోగా ఆశ్రమం విద్యార్థులు ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి రక్తదానం గురువారం రక్తదానం చేశారు. మూడు రోజులుగా రాజమహేంద్రవరం, కాకినాడ, కొత్తపేట, అమలాపురం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న పేషెంట్లు కొరకు 53 మంది రక్తదానం చేశారని యోగా గురువు యోగా శ్రీనివాస్ అన్నారు. కార్యక్రమంలో కానిస్టేబుల్ బొడ్డు వెంకటేష్ కానిస్టేబుల్ సూరిబాబు వంకాయల సతీష్ ,పాటి ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదానం చేస్తున్న విద్యార్థి

అన్ని రంగాల్లో బాలికలు ప్రయోజకులు కావాలి

ప్రజాశక్తి-ఆలమూరు

ప్రస్తుత పరిస్థితుల్లో బాలికలు అన్ని రంగాల్లో ప్రత్యేక శిక్షణ పొంది ప్రయోజకులుగా అభివద్ధి చెందాలని ఎస్ఐ ఎల్.శ్రీనివాస్ నాయక్ పిలుపునిచ్చారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకల్లో భాగంగా మండలంలోని చెముడులంక ఎస్టీఎస్ఎన్ఎమ్ జెడ్‌పి ఉన్నత పాఠశాలలో సర్పంచ్ తమ్మన శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆయన గురువారం హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ రక్షణ చట్టాలపైన అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఎమ్ బి.శివరాం కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మి, పాఠశాల వ్యవస్థాపక అధ్యక్షుడు టి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి రూ 2.30 లక్షల సాయం

ప్రజాశక్తి-రామచంద్రపురం

నియోజకవర్గంలోని కుయ్యేరు కు చెందిన బండి సునీత నరాలవ్యాధితో బాధ పడుతోంది. బాధితురాలికి రూ.2. లక్షల 32 వేలు కాపు ఐక్యవేదిక ద్వారా గురువారం అందజేశారు. ఈ కార్యక్రమం లో మాగాపు అమ్మిరాజు, చిక్కాల దొరబాబు, ఆళ్ల బుజ్జి, అల్లంకష్ణ, నామావెంకన్న బాబు, దేగల సతీష్ పెన్నడ బుచ్చిరాజు, నున్న చిట్టిబాబు, సీరిగినీడి సత్తిబాబు, డాక్టర్ బాబు పాల్గొన్నారు.

పేరు మార్పు

మామిడికుదురు మండలం, లూటుకుర్రు గ్రామానికి చెందిన దాకే సంఘమిత్ర, భర్త: తాడి శ్రీనివాసరావు తెలియజేయునది ఏమనగా **J3957258** నంబరు గల పాస్‌పోర్ట్‌లో నా పేరు **తాడి సంఘమిత్ర, భర్త: తాడి శ్రీనివాసరావు** గా ఉంది. నా ఆధార్ కార్డ్ (2974 5501 6394) లో **దాకే సంఘమిత్ర, భర్త: తాడి శ్రీనివాసరావు** గా ఉన్నది. కావున ఇక పై నా పేరును **దాకే సంఘమిత్ర, భర్త: తాడి శ్రీనివాసరావు** గా పరిగణించవలేనని తెలియజేయుచున్నాను.

దాకే సంఘమిత్ర
భర్త: తాడి శ్రీనివాసరావు, డో.నెం.1-126, లూటుకుర్రు, మామిడికుదురు మండలం, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పబ్లిక్ నోటీస్

నా క్లయింట్ ఐ.డి.యఫ్.సి ఫస్ట్ బంక్ లిమిటెడ్, రాజమండ్రి మేనేజర్ వారు ఇచ్చిన సంజాయిషీ పై యావన్మందికి తెలియజేయునది ఏమనగా రాజమండ్రి వాస్యవ్యూలు వాక నరసింహ రావు గారు వారికి చెందిన దిగువ షెడ్యూలు ఆస్తి పై తనఖా బాకీ ఇప్పించవలసిందిగా దరఖాస్తు చేసుకొనియున్నారు. షెడ్యూలు ఆస్తి వక నరసింహ రావు గారు 24-11-1970 vide Doc.No.4368/1970 consisting of 83.4 square yards of site under two items ద్వారా క్రయము పొందియున్నారు. సదరు ఆస్తి పై లోకులు ఎవరి కైనాను జప్తులు, ఇంజంశనులు క్రియా అగ్రిమెంట్లు, కోర్టు తగాదాలు ఇతర అభ్యంతరములు ఏమైనా వున్న యెడల ఈ ప్రకటన తేదీ లగాయతు మూడు రోజుల లోపల తగిన వ్రత పూర్వక ఆధారములతో నాకు గాని, నా క్లినేట్‌కు గాని తెలియజేయవలయును. గడువు తేదీ లోపల ఎటువంటి అబ్యాంతరములు రాణి యెడల సదరు ఆస్తి నిర్వివాద నిశ్చెచి ఆస్తిగా భావించి లోనూ ప్రాసెస్ చేయూదురు. గడువు తరువాత వచ్చిన ఎట్టి అభ్యంతరములు, నా క్లైంటును బైండ్ చేయవు.

SCHEDULE: East Godavari District, Rajahmundry Sub-Registry, Rajahmundry Municipal 4th Ward, Kaspa Ullithota street, old Door No.4-234, new Door No.7-17-14 [as per property tax receipt] in an extent of 70 square yards of site in Town Survey No.475/P bounded by:
EAST: Rajaveedhi-10.5 ft. ***SOUTH:*** Joint wall between this property and property of Lachireddy Surya Rao, and average site-60.0 ft. ***WEST:*** Site belongs to Nekkala Palipilli Katta Veerayamma-10.5 ft. ***NORTH:*** Joint wall between this property and property of Boddu Yerrayya Naidu-60.0 ft.
Within the above boundaries site consisting of 70 square yards of site and along with all usual and easumentary rights etc.
Boundaries for Joint Lane:
EAST: Rajaveedhi-2.0 ft. ***SOUTH:*** Property belongs to Yeluri Jagannadham -60.0 ft. ***WEST:*** Site belongs to Nekkala Palipilli and others -2.0 ft. ***NORTH:*** Wall belongs to Lachireddy Surya Rao -60.0 ft.
Within the above boundaries site consisting of 13.4 square yards of site and along with all usual and easumentary rights etc.

Rajahmundry, 06-10-2023. **K.S.LAXMINARAYANA, K.P.TANUJA** Advocates, Rajahmundry.

PUBLIC NOTICE

Under the instructions of my Client IDFC First Bank Ltd., Rajahmundry branch, represented by its Branch Manager, I issue the following Public Notice.

That one Vaka Narasimha Rao, resident of Rajahmundry, has approached my client for mortgage loan by mortgaging the notice schedule property. Sri Vaka Narasimha Rao got the schedule property under Registered sale deed dated 24-11-1970 vide Doc.No.4368/1970 consisting of 83.4 square yards of site under two items. My client intends to provide mortgage loan of the schedule property. Therefore So if anyone is having any agreement, attachment, charge, or any litigation etc., over the schedule property, public is hereby called upon to raise their objection within Three Days from the date of publication of this notice to me or to my client through documentary evidence or else the schedule property shall be treated as undisputed property and my client shall process the loan to Vaka Narasimha Rao. If any objections received after the due date it will not bind my client.

SCHEDULE: East Godavari District, Rajahmundry Sub-Registry, Rajahmundry Municipal 4th Ward, Kaspa Ullithota street, old Door No.4-234, new Door No.7-17-14 [as per property tax receipt] in an extent of 70 square yards of site in Town Survey No.475/P bounded by:
EAST: Rajaveedhi-10.5 ft. ***SOUTH:*** Joint wall between this property and property of Lachireddy Surya Rao, and average site-60.0 ft. ***WEST:*** Site belongs to Nekkala Palipilli Katta Veerayamma-10.5 ft. ***NORTH:*** Joint wall between this property and property of Boddu Yerrayya Naidu-60.0 ft.
Within the above boundaries site consisting of 70 square yards of site and along with all usual and easumentary rights etc.
Boundaries for Joint Lane:
EAST: Rajaveedhi-2.0 ft. ***SOUTH:*** Property belongs to Yeluri Jagannadham -60.0 ft. ***WEST:*** Site belongs to Nekkala Palipilli and others -2.0 ft. ***NORTH:*** Wall belongs to Lachireddy Surya Rao -60.0 ft.
Within the above boundaries site consisting of 13.4 square yards of site and along with all usual and easumentary rights etc.

Rajahmundry, 06-10-2023. **K.S.LAXMINARAYANA, K.P.TANUJA** Advocates, Rajahmundry.

దావా సమను

మహారాజశ్రీ 7వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, కాకినాడ
ఒ.ఎస్. 759/2023

మధ్యన:
శ్రీమతి కొప్పిశెట్టి సత్యవతి **-వాది**
మరియు
అనసూరి వెంకటరమణ **-ప్రతివాది**

టు:
అనసూరి వెంకటరమణ, తండ్రి: వెంకట రమణ, హిందు, వయస్సు 40, వ్యాపారం, డోర్ నెం. 3-167, పాత గైగోలుపాడు, కాకినాడ రూరల్ మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో మీకు ఎన్నిమార్లు సమన్లు పంపిననూ పుచ్చుకొనక త్రిప్పివేయుచున్నారు. పై నెంబరు కేసు **ది. 20-10-2023వ తేదీ** వాయిదా అయివున్నది. సదరు తేదీని మీరు **ఉదయం గం॥ 10.30 ని॥లకు** స్వయముగా గాని, వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు తెలియపర్చుకొనవలెను. లేనియెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

వి.వి.కేశవ రమణారావు
కాకినాడ అడ్వకేట్, వినుకొండవారి వీధి
తేది.11-10-23. కాకినాడ-533001

The Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada, E.G.Dist., A.A.C.F. No. 109/2022

Between:
M/s. Usha Bala Chits Private Limited, (Foremerly known as Usha Bala Chits and Investments Private Limited) Rajahmundry. Represented by its Asst. Manager/ Foreman M.Narasimha Rao. ***...Disputant***
AND
Vectus World & Others ***...Opponents***

Opponent No. 01:
Vectus World, Prop: M.Sridevi, D.No. 50-3-17, Sri Venkateswara Vishnuvi Nilayam Apartment, 2nd Floor, Flat No. 203, Yesu vari Veedhi, Jagannaikpur, Kakinada, E.G.Dist.,

Opponent No. 07:
Neelam Satyavathi, W/o. N.V.Rama Rao, Hindu, Female, House wife, age: 62 years, D.No. 50-1-5/A, Main Road, Behind HDFC ATM, Yanam Road, Jagannadhapuram, Kakinada, E.G.Dist.,

పై నెంబర్ దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 8,35,107/-** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో 1st & 7th వ అపోనెంట్స్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 27-10-2023వ తేదీకి వాయిదా అయివున్నది. పై నెంబర్ దావాలో మీకు ఆక్షేపణలు వున్న యెడల ఆరోజు అనగా **ది. 27-10-2023వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడును.

Place: Kakinada
Date: 3-10-2023

DEPUTY REGISTRAR OF CHITS
District Registrar Office
Kakinada, E.G.Dist.,

సంక్షిప్త వార్తలు

అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ శంకుస్థాపన

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజక వర్గంలో పలు అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ గురువారం శంకుస్థాపన చేశారు. గిరియంపేట రక్షా హరికష్ణ జూనియర్ కళాశాలలో టాయిలెట్ బ్లాక్, సిసి రోడ్ నిర్మాణం, దరియాల తిప్పలో అంబేద్కర్ విగ్రహం నుంచి నూకలమ్మ టెంపుల్ వరకు డ్రెయిన్ నిర్మాణం, దరియాలతిప్ప వాటర్ వర్క్స్ వద్ద అభివృద్ధి పనులు, కురసంపేటలో హిందూ శ్మశనవాటివద్ద రోడ్డు, ఇతర అభివృద్ధి పనులు, సీఫుల్ రెస్టారెంట్‌లో వాటర్ ఎలివేటెడ్ పనులు, ప్రభుత్వ అతిథి గహంలో ఇంప్రూవ్ మెంట్ పనులకు ఆయన భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎఒ ఆర్.మునిస్వామి, ఇఇ వీర సెల్వం, ఎఇ నాగరాజు, జ్యోతి రాజు, భాస్కర్, సిఐ షణ్ముగం, ఎస్ఐలు నూకరాజు, వీరభద్రస్వామి పాల్గొన్నారు.

In The Hon'ble SC, ST Cum POA (MACT) Judge Rajahmundry :: E.G.Dist M.V.O.P.No. 186 of 2021

Between:
Chitturi Sasikanth, Rep. by His Father Ch.Govinda Raju. ***...Petitioner***
AND
Palli Annavaram and Others ***...Respondents***

TO:
R-3: Jagatha Veera Subrahmanyam, S/o. Chinna Konda Raju, Holder of Tractor AP 37 CG 9719, D.No. 106, Near Cheruvu, Tallapalem, E.G.Dist.

ప్రకటన

పై నెంబరు దావా గ్రంధములో 3వ రెస్పాండెంటు అయిన మీకు ఎన్ని మార్లు సమన్లు పంపిననూ ఉద్దేశ పూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారి ఆర్డరు ప్రకారం **ది.31-10-2023న మీరు ప్రత్యక్షంగా గాని, లేదా మీ ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ 10:30 ని॥లకు హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలియపరచవలెను.** అటుల హాజరు కానిచో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానము చేయుదురు.

//BY ORDER//
M.SIVA SURYA KUMAR
Advocate, V.B.Puram,
Rajahmundry.
Cell: 93962 35799

The Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada, E.G.Dist., A.A.C.F. No. 75/2023

Between:
M/s. Usha Bala Chits Private Limited, (Foremerly known as Usha Bala Chits and Investments Private Limited) Rajahmundry. Represented by its Asst. Manager/ Foreman M.Narasimha Rao. ***...Disputant***
AND
Vectus World & Others ***...Opponents***

Opponent No. 01:
Vectus World, Prop: M.Sridevi, D.No. 50-3-17, Sri Venkateswara Vishnuvi Nilayam Apartment, 2nd Floor, Flat No. 203, Yesu vari Veedhi, Jagannaikpur, Kakinada, E.G.Dist.,

Opponent No. 07:
Neelam Satyavathi, W/o. N.V.Rama Rao, Hindu, Female, House wife, age: 62 years, D.No. 50-1-5/A, Main Road, Behind HDFC ATM, Yanam Road, Jagannadhapuram, Kakinada, E.G.Dist.,

పై నెంబర్ దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 8,68,046/-** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో 1st & 7th వ అపోనెంట్స్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 27-10-2023వ తేదీకి వాయిదా అయివున్నది. పై నెంబర్ దావాలో మీకు ఆక్షేపణలు వున్న యెడల ఆరోజు అనగా **ది. 27-10-2023వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడును.

Place: Kakinada
Date: 3-10-2023

DEPUTY REGISTRAR OF CHITS
District Registrar Office
Kakinada, E.G.Dist.,

The Deputy Registrar of Chits/ Arbitrator at Kakinada, E.G.Dist., A.A.C.F. No. 74/2023

Between:
M/s. Usha Bala Chits Private Limited, (Foremerly known as Usha Bala Chits and Investments Private Limited) Rajahmundry. Represented by its Asst. Manager/ Foreman M.Narasimha Rao. ***...Disputant***
AND
Vectus World & Others ***...Opponents***

Opponent No. 01:
Vectus World, Prop: M.Sridevi, D.No. 50-3-17, Sri Venkateswara Vishnuvi Nilayam Apartment, 2nd Floor, Flat No. 203, Yesu vari Veedhi, Jagannaikpur, Kakinada, E.G.Dist.,

Opponent No. 02:
Neelam Satyavathi, W/o. N.V.Rama Rao, Hindu, Female, House wife, age: 63 years, D.No. 50-1-5/A, Main Road, Behind HDFC ATM, Yanam Road, Jagannadhapuram, Kakinada, E.G.Dist.,

Opponent No. 06:
Neelam Venkata Ramesh, S/o. N.V.Rama Rao, Male, Employee, age 45 years, Loco Pilot, Port Station, Kakinada, E.G.Dist.,

Opponent No. 07:
Madada Srinivasa Rao, S/o. Rama Rao, Male, Business, age 45 years, D.No. 50-3-17, Sri Venkateswara Vishnuvi Nilayam Apartment, 2nd Floor, Flat No. 203, Yesu vari Veedhi, Jagannaikpur, Kakinada, E.G.Dist.,

పై నెంబర్ దావాలో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 9,09,106/-** కొరకు పై నెంబరు దావా దాఖలు చేసి వున్నారు. సదరు దావాలో 1st, 2nd, 6th & 7th వ అపోనెంట్స్ అయిన మీ యొక్క హాజరు నిమిత్తం ది. 27-10-2023వ తేదీకి వాయిదా అయివున్నది. పై నెంబర్ దావాలో మీకు ఆక్షేపణలు వున్న యెడల ఆరోజు అనగా **ది. 27-10-2023వ తేదీన ఉదయం గం॥ 11.00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీసు, కాకినాడ వారి ఎదుట హాజరై తెలియపరచవలెను. లేనియెడల మీ పరోక్షము నందు విచారించి తీర్మానించబడును.

Place: Kakinada
Date: 3-10-2023

DEPUTY REGISTRAR OF CHITS
District Registrar Office
Kakinada, E.G.Dist.,